నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు 8



కొత్త జిల్లాలో సీఎం తొలి అడుగు



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# సర్వేయర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి

- జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్

సూర్యప్రతినిధి, బాపట్ల

రీ సర్వే జరుగుతున్న గ్రామాలలో ఉప తహసిల్దార్, సర్వేయర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. రెవెన్యూ, తదితర అంశాలపై రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే జరిగే గ్రామాలలోని సర్వేయర్లు తప్పనిసరిగా సంబంధిత గ్రామంలోనే



ఉండేలా చర్యలు తీసుకోవాలని సాయి ప్రసాద్ చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. బాపట్ల జిల్లాలోని 10 గ్రామాలలో రీ సర్వే ప్రక్రియ సాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. 6,400 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,287 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు. మిగిలిన పట్టాదారు పాసు పుస్తకాలు తక్షణమే అర్హులైన ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, ఈకేవైసీ ప్రక్రియ 68.32 శాతానికి చేరిందన్నారు. బాపట్ల జిల్లా రాష్ట్రంలోని 5వ స్థానంలో నిలిచిందన్నారు. సమావేశంలో సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి, జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, భూములు రికార్డుల శాఖ ఏడి శేషగిరిరావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షఫీ పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్యకర్తల రిలే నిరాహార దీక్షలు

పర్చూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అంగన్వాడి కార్యకర్తలు ,ఆయాల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పర్చూరు. అంగనవాడి కార్యకర్తలు కోరారు. స్థానిక అంగన్వాడి కార్యాలయం ఆవరణలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు అంగన్వాడి కార్యకర్తల కార్యదర్శి రాణి మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే అంగనవాడి కార్యకర్తల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చారని. ప్రస్తుతం ఇస్తున్న జీతాలు ఎంత మాత్రం సరిపోవటం లేదని ప్రస్తుతం అంగన్వాడి టీచర్లకు ఇస్తున్న 11 వేల ఐదు వందల రూపాయలు జీతాన్ని 26000రూపాయలకు పెంచాలని సంక్షేమ పథకాలు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు కూడా వర్తింపజేయాలని. అన్ని పాఠశాలలు మాదారిగనే అంగన్వాడి పాఠశాలకు వేసవికాలం సెలవులు . ప్రకటించాలని సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో మంలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు.మంగళవారం నియోజకవర్గంలోని 29 మంది లబ్ధిదారులకు 19 లక్షల 9 వేల 250 రూపాయల విలువచేసే చెక్కులు ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకూడదన్న సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రజలకు సకాలంలో సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తోందన్నారు.



## ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన సదస్సు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మంగళవారం చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,జడ్పీ ఉన్నతపాఠశాలలో ఫ్లోరోసిస్ పై జిల్లా ఫ్లోరోసిస్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరోసిస్ అనే వ్యాధి త్రాగే నీటిలో లేదా ఆహారంలో ఫ్లోరైడ్ అనే మూలకం ఉండాల్సిన పరిమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల వచ్చే ఒక దీర్ఘకాలిక అనారోగ్య సమస్య అని, ఈ వ్యాధి ఫ్లోరిన్ ఎక్కువగా ఉన్న నీటిని, ఫ్లోరైడ్ ఎక్కువగా ఉన్న నేలల్లో పండించిన పంటలను తీసుకోవడం ద్వారా ఎక్కువగా వస్తుందని ఆయన తెలిపారు. ఫ్లోరోసిస్ టెక్నీషియన్ అంజిరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ హెల్త్ సూపర్వైజర్ చిరంజీవి హెల్త్ అసిస్టెంట్ మురళి ఏఎన్ఎం కల్పన ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్నులను చెల్లించండి



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఎంపీడీవో నేతాజీ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను లు అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదు పై రికార్డులను తనిఖీ చేశారు. 10% అధికంగా వసూలు చేసినట్లు నిర్ధారించారు అయితే ఒక్కో ఇంటికి వంద నుంచి 150 రూపాయలు అధికంగా వసూలు చేశారని అన్నారు. గతంలో పనిచేసిన కార్యదర్శులు తప్పిదాల వలన పొరపాటు జరిగి ఉంటుందని అన్నారు. గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి ఇంటి పనులను సకాలంలో చెల్లించాలని కోరారు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంకొల్లు ప్రాజెక్టు కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం రోజు టీచర్స్ రిలే దీక్షలో కూర్చున్నారు. బుధవారం రోజు ఆయాలు దీక్షలో కూర్చోనున్నారు. ఇంకొల్లు సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఐదు సంవత్సరముల నుండి జీతాలు పెంచలేదు గత ప్రభుత్వం లో 42 రోజులు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి జూలై నెలలో జీతాలు పెంచుతాము అని అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 42 రోజుల దీక్ష శిబిరాల వద్దకు వచ్చి అధికారంలో వచ్చిన వెంటనే మీ సమ స్యలు పరిష్కరిస్తాము, మీ జీతాలు పెంచుతాము అని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా అంగన్వాడి మహిళలకు ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు చేయలేదని ఆవరోపించారు. అంగన్వాడి వర్కర్స్ కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు.దీక్షలో ఎస్.కె హాఫీజ ఎస్.కె మస్తాన్ బి, డి.శ్రీలక్ష్మి, కె.కోటేశ్వరి, కే.జ్యోతి, షహీర, అనిత, అనురాధ, హైమావతి పాల్గొన్నారు.

## పునర్విక కోసం విరాళం సేకరించిన చిన్నారులు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడులో సెయింట్ జోసెఫ్ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థులు పునర్విక ఆరోగ్య వైద్య ఖర్చుల కోసం విరాళాలు సేకరించారు. విద్యార్థుల దశలోనే ఈ చిన్న వయసులో ఇలాంటి పెద్ద సంకల్పంతో పునర్వికకు పునర్జన్మ ప్రసాదించాలంటే వైద్య ఖర్చులకు అందించాల్సిన నిధిలో తమ వంతు సహాయం అందించాలని వారు చేపట్టి కురిచేడు పట్టణంలో నిధి సేకరణకు చేతులు చాచారు. అద్భుతమైన ఈ ఆర్థిక చేయూత నిధి సేకరణ చేస్తున్న వారి యొక్క తీరును చూసి కురిచేడు ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా విద్యార్థి గౌరూరి లక్ష్మీనరసింహాతో సూర్య మీడియా ప్రశ్నించగా అతను చెప్పిన సమాధానం మేము ఆ చిన్నారి పునర్విక కు పునర్జన్మ ప్రసాదించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాము. అలాగే మా వంతు ఆమె వైద్య ఖర్చులకు గాను కురిచేడు ప్రజలనుండి సేకరించి అందించడానికి సిద్ధంగా ఉన్నాము. ఏం చేసే ఈ కార్యక్రమం అందరికీ ఆలోచన కలిగించాలని తద్వారా ప్రతి ఒక్కరి తమవంతుగా వైద్య ఖర్చులకు అవసరమైన నిధులు సేకరించి పంపించాలని తెలిపారు. సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కౌలూరి లక్ష్మీ నరసింహ కవులూరి గౌతమ్ చైతన్య నందు సాత్విక్ మొదలైన వారు కలసి రూ.3వేలు సేకరించారు. రూ.10వేలు సేకరించాలనే లక్ష్యంతో వారు ఉన్నట్టు విద్యార్థులు తెలియజేశారు.

## పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు మంజూరు

సూర్యప్రతినిధి, బాపట్ల



జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూక్ష్మ, చిన్న, మధ్య, భారీ పరిశ్రమల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల కోసం అందిన 55 దరఖాస్తులను పరిశీలించి, సకాలంలో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం 2025-26 కింద ఇప్పటివరకు 163 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి, 815 మందికి ఉపాధి అవకాశాలు కల్పించి నట్లు పేర్కొన్నారు. ఇందుకు రూ. 4.36 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్ ఎస్ ఎం ఈ ఎంట్రీ ప్రీమియం షిప్ డెవలప్మెంట్ పాలసీ 2024-29 కింద 20 తయారీ పరిశ్రమలకు స్థిరపెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ రాయితీ, సేల్స్ టాక్స్ రాయితీ మరియు పావలా వడ్డీ రాయితీల కింద రూ. 1.60 కోట్ల రూపాయాల రాయితీలు మంజూరు చేయబడింది. జిల్లా పరి శ్రమల అధికారి వై. రామకృష్ణ, ఎపిక్ జోనల్ మేనేజర్ నరసింహారావు, మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, ఎఫ్ ఏ పి ఎస్ ఐ ఏ ప్రతి నిధి భక్తవ త్సలం, శివకృష్ణ, నాబార్డ్ ఏజీఎం, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి పాల్గొన్నారు.



## అంబులెన్స్ రవాణా ఛార్జిల పోస్టర్ ఆవిష్కరణ

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రజల నుండి ఛార్జీలు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంబులెన్స్ రవాణా చార్జీల పోస్టర్ పట్టికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అధిక ఛార్జీలు వసూలు చేసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 7702806804 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే డిఎంహెచ్ఓ లేదా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ డాక్టర్ పద్మవతి, డిఆర్డిఎ పీడీ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇలవర, కట్టవారిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

కొండపి, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని ఇలవర, కట్టవారిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యాక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి యం. మాల్యాద్రి అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయధికారి మాట్లాడుతూ శనగలు రూ.5875లు, కందులు రూ.8వేలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు ఆయన తెలియపరిచారు. రైతు సోదరులు తమ గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రం వద్దకు తమ ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువెళ్ళి వేలిముద్ర వేసి తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రంలో వారు పండించిన పంటను అమ్ముకోవడానికి అర్హులు అన్నారు. కార్యక్రమంలో ఎఇఓ పి.కుమార్, విఏఏ శృతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిన్నగంజాం,మేజర్ న్యూస్: విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పెదగంజాం, నీలాయపాలెం, గొల్లపాలెం, పల్లెపాలెం,కాటంవారి పాలెం, కోడూరువారిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, చిన్నగంజాం ఏఈ,ఎల్ బ్రహ్మం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అంతరాయానికి ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## సీపీఎం సీనియర్ కార్యకర్త చంద్రమౌళి మృతి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ కార్యకర్త కామేపల్లి చంద్రమౌళి(83) వయోభారంతో పాటు అనారొగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన 1979లో సీపీఎం ప్రారంభ శాఖలో సభ్యునిగా ఉన్నారు. ఆయన ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నుండి కార్యకర్తగా పని చేస్తూ మరణించే వరకు కార్యకర్తగానే కొనసాగారు. ఆయనకు భార్య వరమ్మ, ముగ్గురు కుమార్తెలు కలరు. ఆయన భౌతిక కాయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, మండల సీనియర్ నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, వై.సిద్దయ్య, కంకణాల ఆంజనేయులు, నెరుసుల వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, బి.రఘురాం, కాలం సుబ్బారావు మండలకార్యదర్శి కిలారి పెద్దబ్బాయి నాయకులు షేక్ మస్తాన్, నల్లూరి వెంకట శేషయ్య, బత్తుల ముసలారెడ్డి, అబ్బూరి లక్ష్మీనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు ఉన్నారు.


## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సంధర్భంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు గ్రామపంచాయతీ ప్రముఖులు శనికలమస్తాన్ సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులతో పాటు కోవిలంపాడు మిట్టపాలెం శీలంవారిపల్లె గ్రామాలకు చెందిన పలువురు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన దాత శనికల మస్తాన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## యుఎఫ్ఎస్ సర్వే పూర్తి చేయాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: యుఎఫ్ఎస్ సర్వే తక్షణమే పూర్తి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.పద్మ అన్నారు. మంగళవారం మడనూరు గ్రామ పంచాయితీని ఆమె ఆకస్మికంగా సందర్శించినారు. యుఎఫ్ఎస్ సర్వే, ఇంటి పన్ను వసూలు విషయంలపై అందరూ సచివాలయ సిబ్బందితో సమాచారం తెలుసుకొని, వీలైనంత త్వరగా యుఎఫ్ఎస్ సర్వే ఇంటి పన్ను త్వరగా వసూలు చేయుటకు తన చర్యలు తీసుకొని వలసిందిగా ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గోపాలకృష్ణమూర్తి, డిప్యూటీఎంపీడీవో (సచివాలయములు)నాగేశ్వరరావు, పంచాయతీకార్యదర్శి బాలాజీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# తౌషిక్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

### కనిగిరిమాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: తౌషిక్ మృతి పై పోలీసులు, త్రిసభ్య కమిటీ పారదర్శకంగా, నిజాయితీగా సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. కనిగిరి పట్టణశీ తొమ్మిదో వార్డుకు చెందిన సయ్యద్ అలీ కుమారుడు తౌషిక్(11) విద్యార్థి సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానస్పద రీతిలో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మంగళవారం కనిగిరి లోని వారి నివాసగృహనికి వెళ్లి తౌషిక్ తల్లిదండ్రులను పరామర్శించి, మాట్లాడారు. బాలుడు తౌషిక్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా అక్కడ బాలుడి మృతిపై ప్రత్యేక విచారణ అధికారిగా నియమితులైన కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషాతో కదిరి బాబురావు మాట్లాడారు. బాలుడు మృతి చెంది పదిరోజులు కావొస్తున్న నేటికీ పోస్ట్ మార్టం నివేదిక రాకపోవడం ఆంతర్యం ఏమిటని సి ఐ ని కదిరి బాబురావు ప్రశ్నించారు. బాలుడి మృతి పై నిస్పక్ష పాతంగా విచారణ జరిపి దోషులకు శిక్ష పడేలా చూడాలన్నారు. బాధితులకు అండగా వైఎస్సార్‌సిపి ఉంటుందన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల ప్రకారం కేసు విచారణను జరిపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ డిష్ జిలాని, పోలిచర్ల రహీం, డాక్టర్ నాయబ్ రసూల్, గౌస్ బాషా, నాగూర్ వలి, కరిముల్లా, సర్దార్, రషీద్, ముత్యాల ప్రతాప్, షేక్ షరీఫ్, ఫిరోజ్, నాగూర్ బి, మద్దిశెట్టి భారతి, మార్తల రాము రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాదాల విగ్రహ స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని దిన్నెపురం నందు సోమవారం రాత్రి విగ్రహాల ఏర్పాటు విషయంలో రెండు సామాజిక వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్న నేపథ్యంలో వివాదాలకు కారణం అయిన ప్రాంతాన్ని మంగళవారం చీమకుర్తి తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజలందరూ సంయమనం పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని ఇరు వర్గాల వారు కలిసి మెలసి ఉండాలని ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రజలకు సూచించారు.

**పోలీస్ పికెట్ ఏర్పాటు**

చీమకుర్తి దిన్నెపురం ప్రాంతంలో విగ్రహాల ఏర్పాటుపై రెండు సామాజిక వర్గాల మధ్య వివాదం కొనసాగడంతో సోమవారం రాత్రి నుంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోలీస్ పికెట్ కొనసాగుతుందని చీమకుర్తి సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో స్వరూపరాణి



పంగులూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరు గ్రామములోని యస్.సి.కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ సెంటర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి పరిశీలించారు. అంగన్వాడీ టీచర్స్ తో మాట్లాడి తగు సూచనలు చేశారు. అంగన్వాడి సెంటర్ పిల్లలతో ముచ్చటించారు .అనంతరం పంగులూరు-2 స్వర్ణ గ్రామం పరిధిలో జరుగుచున్న యు ఎఫ్ ఎస్ సర్వే పరిశీలించి, తదుపరి పీ4 యాక్టివిటీస్ గురించి చర్చించారు. పంగులూరు గ్రామములో హౌస్ టాక్స్ కలెక్షన్ గురించి ప్రజలలో అవగాహన కల్పించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలంటే సకాలములో ఇంటి పన్ను కట్టాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో దోమలను నియంత్రించాలంటూ ఐద్వా నిరసన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో దోమలకు చర్యలు చేపట్టాలని కోరుతూ 48వ డివిజన్ దిబ్బల రోడ్డులో ఐద్వా ఆధ్వర్యంలో దోమతెరలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ దోమలు పగలు రాత్రి విపరీతంగా కుడుతున్నాయి డివిజన్లో కాలువల శుభ్రం చేయక పోవడం ప్యాగింగ్ చేయకపోవడంపోతురాజు కాలవ ఆధునికరణ పనులు చేయకపోవడం వలన దోమలు విపరీతంగా వస్తున్నాయి వీటి నివారణకు నిధులు కేటాయించి నిరంతరం ప్యాగింగ్ చేయడం పోతురాజు కాలువ ఆధునికరణ చేపట్టడం మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచికాలువలను ప్రతిరోజు శుభ్రం చేయడం వలన నివారణ చర్యలు చేయవచ్చును. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో దోమలు పెద్ద సమస్యగా ఉంది కానీ మున్సిపల్ పాలకవర్గం అధికారులు వీటిని పట్టించుకోవడం లేదు ఒంగోలు సెంటర్లో రంగులు వేయటం అలంకరణ చేయడం చేస్తున్నారు తప్ప దోమలపై దృష్టి పెట్టి వాటి నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి రంగమ్మ జి. కళ్యాణి, వై. ఆంజనీ దేవి, కే. రాజేశ్వరి, ఎస్. ఇంద్జ్యోతి, జి. నాగమ్మ, మల్లేశ్వరి, సిఐటియు నాయకులు జి. బీష్మాచారి, పి. విజయకుమార్త తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలులో మాదిగలకు ఆరామక్షేత్రం నూతన భవనం నిర్మించాలి సుజన్‌మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో మాదిగలలో సొంత ఇల్లు లేని వారు, అనాధలు, నిరాశ్రయులు వారు చనిపోయినప్పుడు కర్మకాండలను నిర్వహించుకోవడానికి మాదిగలకు ప్రత్యేకంగా ఆరామ క్షేత్రంకు స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. మంగళవారం అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత ఇల్లు లేకుండా, అద్దె ఇండ్లలో ఉంటూ ప్రైవేటు ఉద్యోగాలతో పాటుగా, కూలి పనులు చేసుకుని జీవన ఉపాధి చేసుకుంటూ ఉంటున్న వారు చనిపోయినప్పుడు, కనీసం ఆ మృతదేహాన్ని కూడా అద్దె ఇంట్లోకి ఉండనీయకుండా ఉండటం, మానవత్వానికి మాయని మచ్చలాగా తయారయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు, తేళ్ల జయరాజ్, బక్కా ఆనంద్, సురేష్, యాదవ జేఏసీ ఒంగోలు నగర అధ్యక్షులు దూళ్ళ అప్పారావు, ప్రకాశం జిల్లా సఫాయి మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు పొగడ్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలించిన శాస్త్రవేత్తలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మొక్కజొన్న పంట సాగు చేసి పంట ఎదుగుదల సరిగాలేదని, ఒకే మొక్కకు రెండు మూడు కండెలు వచ్చుచున్నదని చందలూరుకు చెందిన రైతులు వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. విషయాన్ని ఏవో సుబ్బారెడ్డి ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో సంబంధిత శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ దయానా గ్రేస్ మంగళవారం చందలూరు విచ్చేసి రైతుల పొలాలను పరిశీలించారు. రైతులు సాగుచేసిన పద్ధతులు, ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వాడిని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని నమూనాలను పరిశీలన కోసం తీసుకువెళ్తున్నామని తదుపరి నివేదిక అందజేస్తామని ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ దయానా గ్రేస్ తెలిపారు. ఈ పరిశీలనలో రైతులు సంబంధిత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో కదిరి బాబురావు

కనిగిరి మేజర్‌న్యూస్: మత సామరస్యానికి ప్రతికగా ఇఫ్తార్ విందు అని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. మంగళవారం కోవిలంపాడు గ్రామంలో ముస్లిం సోదరులకు గోను చంద్రశేఖర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కదిరి బాబురావు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి, ఇరగని చలపతి రావు, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, మస్తాన్ రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, షేక్ అహమ్మద్, ఏలిక నాగేశ్వర రావు, షేక్ నాయబ్ రసూల్, నున్నా నారాయణ, ఎన్.శ్రీనివాసులు, ఇమామ్ హుసేన్, సుభాని, గోపి,జైలా, నాగూర్, కొట్టె శ్రీను, గోను రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న పాడి పరిశ్రమను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం దానిని తిరిగి గాడిలో పెడుతోందని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత అత్యధిక ప్రాధాన్యత కలిగిన పాడి పరిశ్రమను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా కలిగి ఉందని గుర్తుచేశారు. అలాంటి కీలక రంగాన్ని 2019-24 మధ్య నిర్లక్ష్యం చేయడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్పెషాలిటీ హాస్పిటల్, వెటర్నరీ పాలీ క్లినిక్, ఏరియా వెటర్నరీ హాస్పిటల్స్, దాదాపు 1500 లకు పైగా వెటర్నరీ డిస్పెన్సరీలు, 1200కు పైగా రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లు, మొబైల్ అంబులెన్స్‌ల్లో ఎక్కడా కూడా కనీస మందులు, సిబ్బంది లేకుండా వదిలేశారని ఎమ్మెల్యే ఏలూరి విమర్శించారు. ఈ శాఖ పూర్తిగా రైతాంగానికి దూరమైందన్నారు. ఐదేళ్లలో ఒక్క వెటర్నరీ డాక్టర్‌ను కూడా నియమించలేదని ఒక్క కొత్త భవనం మంజూరు చేయలేదని ఆరోపించారు. నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో పశు సంవర్ధక శాఖను కొంతమేర ప్రక్షాళన ప్రారంభమైందని. 2019 -24 లో గత ప్రభుత్వంలో ఒక్క కొత్త భవనం కూడా మంజూరు చేయలేదన్నారు. గతంలో అసంపూర్తిగా ఉన్న బిల్డింగులకు తక్షణ నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులు చెల్లించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 1983 లోనే స్వర్గీయ ఎన్టీఆర్ జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఉండాలని ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీఆర్ సంకల్పాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుతం 12 మాత్రమే ఉన్నాయని కొత్త జిల్లాల నేపథ్యంలో అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని కోరారు

**పాడి రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలం...**

గత ప్రభుత్వం నిలిపివేసిన చాఫ్ కట్టర్లు, పశుగ్రాసం, పశుగ్రాస విత్తనాల సబ్సిడీలను తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. అత్యధిక నిధులు కేటాయించి పాడి రైతులకు అండగా నిలవాలని పాడి పరిశ్రమ పునరుద్ధరణతో గ్రామీణ ఉపాధి పెరుగుతుందని, రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు..



## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి

కనిగిరి, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనులకు శంఖస్థాపన, మార్కాపురం బహిరంగ సభకు విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటణలో భాగంగా కనిగిరి టీడీపీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని ఉదయగిరి మాజీ శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ని కలిసిన వారిలో నెల్లూరు జిల్లా గ్రంథాలయం బోర్డు చైర్మన్ మేకపాటి శాంత కుమారి, ఎన్విరాన్మెంట్ బోర్డు చెర్మన్ పొలాంరెడ్డి దినేష్ రెడ్డి, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట రావు తదితరులు ఉన్నారు.



## గొట్టిపాటి కాలనీలో బోరు వేయించిన మాజీ సర్పంచ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులోని గొట్టిపాటి హనుమంతరావు ఎస్సీ కాలనీలో ప్రజలు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో ఆ కాలనీలో మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు బోర్ వేయించారు. 20వేల రూపాయలు వేయడంతో ఆ కాలనీలో మాజీ సర్పంచ్ వెంకటరావు బోరు వేయించారు. కార్యక్రమంలో దానియేలు తాతపూడి పెద రోశయ్య నీటి సంఘం అధ్యక్షులు కంకణాల వెంకట్రావు, టిడిపి నాయకులు బత్తిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రూ. కోటి నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం

యద్దనపూడి, మేజర్ న్యూస్:పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో మండలంలోని అనంతవరం గ్రామంలో రూ. కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువలు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న డ్రైనేజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా నిధులు కేటాయింపుకు సహకరించారని తెలిపారు. గ్రామంలో పోపూరి నరసింహారావు ఇంటి వద్ద నుండి, పెదవల్లి వెంకటేశ్వర్లు ఇంటి వరకు సుమారు 286 మీటర్ల పొడవునా సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. జలజీవన్ స్రవంతి ద్వారా 40 లక్షల నిధులతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పైపు లైను పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ఏలూరికు గ్రామ టీడీపీ అధ్యక్షులు నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, పెదవల్లి ఆంజనేయులు, షేక్ శీను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# శిశువు ప్రాణానికి అండగా ఎమ్మెల్యే ఏలూరి

- అత్యవసర చికిత్సకు సీఎంఆర్ఎఫ్ రూ.3.02 లక్షలు
- మరో రూ.50 వేల సొంత సాయం
- కుటుంబానికి భరోసాగా నిలిచిన సేవామూర్తి'సాంబన్న'





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ప్రజల కష్టసుఖాల్లో ముందుండే నాయకత్వం అంటే ఏమిటో మరోసారి చాటిచెప్పారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. ఆర్థికంగా బలహీనమైన కుటుంబానికి చెందిన చిన్నారి ప్రాణాల కాపాడేందుకు ఆర్థిక స్తోమత లేక దిక్కు దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఎమ్మెల్యేఏలూరి సాంబశివరావు మానవీయ కోణంలో స్పందించి పసిపాపకు ప్రాణబిక్ష పెట్టి సేవాభావానికి నిదర్శనంగా నిలిచారు. ఏడేళ్ల నిరీక్షణ తర్వాత పుట్టిన పాప, అనుకోని ఆరోగ్య సమస్య తో ఇంకొల్లుకు చెందిన షేక్ చాందిని, వైసీపీ వాలంటరీగా సేవలందించిన మహిళ. ఆమె భర్త పటాన్ మహబూబ్ జానీ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వివాహమైన ఏడేళ్ల తర్వాత పాపకు జన్మనిచ్చారు. అయితే తల్లి షుగర్ సమస్యతో బాధపడటం వల్ల పాపకు కూడా జన్మనిచ్చిన కొద్ది కాలంలోనే షుగర్ ఎటాక్ అయింది. అలాగే గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. తక్షణ కార్పొరేట్ చికిత్స అవసరమని చెప్పడంతో కుటుంబం తీవ్ర ఆందోళన చెందింది. ఆర్థిక పరిస్థితి దుర్భలంగా ఉండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి. కొందరు దాతలను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే ఏలూరి తన క్యాంపు కార్యాలయ ప్రతినిధులకు సమాచారం ఇచ్చి, "పాపకు వైద్యం ఆలస్యం కాకూడదు" అని ఆదేశించారు. మొదట తన వంతుగా రూ.50,000 స్వంత నిధులను పంపించి , ఇంకొల్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావుల చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో చిన్నారి వైద్యానికి అవసరమయ్యే మొత్తాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3,02,598 తన రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి వారికి అందజేశారు. కార్యక్రమంలో పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, కొణికి సొసైటి అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వలేరు మార్క్, రఫీ, వడ్లమూడి సాంబయ్య, కామేపల్లి హరి బాబు, ముస్లిం మైనారిటీ నాయకులు ఆరిఫా, మస్తాన్ బాబా ,ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు సీఎం పర్యటనను జయప్రదం చేయండి

- మాజీ మంత్రి దేవినేని ఉమా



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మం స్వామి ఆలయంలో మాజీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కాపురం జిల్లా అనేది ఎంతో మంచిది అని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిశ్రమలు జిల్లా అవ్వడంతో అన్ని కార్యాలయాలు దగ్గరలో ఉండటం తర్లుపాడు మండల ప్రజల అదృష్టం అని అన్నారు. నేడు మార్కాపురం పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయమని మాజీ మంత్రి దేవినేని ఉమా, జిల్లా నాయకులు బెజవాడ సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, ఈర్ల వెంకటయ్య, కాళంగి పెద్దశ్రీనివాసులు, కొలగట్ల కాశీశ్వర రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, మేకల వెంకట్, షేక్ ఖాసీం వలి, కుందురు చిన్న కాశీరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ అఫ్రోజ్, వెన్నా వెంకటరెడ్డి, కొండెబోయిన సునీల్, పఠాన్, కరీముల్లా, షేక్ బాషా, దొడ్డా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులకు నైపుణ్య శిక్షణ తరగతులు

**సూర్యప్రతినిధి, బాపట్ల**




ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో పురోగతి సాధించడానికి అధికారులలో క్రమశిక్షణ, చురుకుతనం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చుండూరు మండలంలోని అన్ని శాఖల మండలస్థాయి అధికారులకు నైపుణ్యాలు మెరుగు పరిచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. విద్యా రంగంలో చండూరు మండలం పురోగతి లేకపోవడం ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలన్నారు. 22 మంది డ్రాప్ అవుట్స్ ఉండడంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం లేదా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. 15 సచివాలయాల పరిధిలో అక్షరాంధ్ర కార్యక్రమానికి 2,280 మందిని మాత్రమే ఎంపిక చేయడమే మిటన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు పురోగతి లేకపోవడం ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. కేవలం 66.78 శాతమే పనులు జరగడం, నిరుపే దలకు ఉపాధి కల్పించలేకపోవడం పై అరా తీశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ ఏడి ఎంఏ కలీం, చుండూరు మండలం తహసిల్దార్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్లతో బసాపురం రోడ్డు నిర్మాణం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కొన్ని గ్రామాల ప్రజల చిరకాల వాంఛ దశాబ్దాల తరబడి ఆయా గ్రామాల ప్రజల కన్న కలలను గొట్టిపాటి లక్ష్మి సాకారం చేశారు. మండలంలోని బసవ పురం గ్రామానికి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు దశాబ్దాల నాటి నుండి సమస్యను అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించిన దాఖలాలు లేవు. బసవాపురం శ్రీనివాస్ నగర్ గ్రామాల ప్రజలు సరైన రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు రోడ్డు గురించి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. స్పందించిన ఆమె సమస్యను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రోడ్డుకు సంబంధించి గత నెలలో గొట్టిపాటి లక్ష్మి భూమి పూజ నిర్వహించారు.

## నేడు సీఎం పర్యటనను విజయవంతం చేయండి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న అపరభగీరథుడు చంద్రబాబు మార్కాపురం వస్తున్న తరుణంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్వాగతం పలికారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని వెనుకబడిన దొనకొండ ప్రాంతానికి పారిస్తూ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న అపర భగీరథుడు చంద్రబాబు నాయుడుకి డాక్టర్ లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా కరువు కోరల్లో అల్లాడుతున్న దర్శి నియోజకవర్గ ప్రజల సాగు, తాగునీరు కష్టాలు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తీరబోతున్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు

# సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, కాశీనాథ్





మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తర్లుపాడు రోడ్డు నందు శ్రీ సాయి బాలాజీ స్కూల్ ఎదుట ప్రాంగణంలో బుధవారం జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు మరియు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల్ల అశోక్ రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళా సాధికారత



## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం
## అవకాశాలను అందిపుచ్చుకొని స్వతంత్రంగా ఎదగాలి
## కెఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్‌లో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యతోనే మహిళా సాధికారత సాధించవచ్చునని సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర కీలకమని ప్రతి మహిళ తనలోని ప్రతిభను గుర్తించి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపునిచ్చారు. గుంటూరులోని కెఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ ఉమెన్ సమ్మిట్ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన, రాజకీయాల్లో మహిళల పాత్ర వంటి కీలక అంశాలపై ఆమె సవివరంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సాధికారికత అభివృద్ధికి సహకరిస్తు న్నాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా దేశం సమగ్ర అభివృద్ధి సాధించగలదని పేర్కొంటూ, యువతులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి రంగాలలో మహిళలు మరింతగా ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఆర్.టి.ఎఫ్ రాష్ట్ర అడ్హాక్ కమిటీల నియామకం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రిటైర్డ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ సమావేశం ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఎస్.ఆనందనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ టీచర్స్ ఫెడరేషన్‌కు రాష్ట్ర అడ్హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో రాష్ట్ర కన్వీనర్‌గా ఏ.సదాశివరావు, కో కన్వీనర్‌గా చంగల్రాయ్ మందడి, సభ్యులుగా ఏ.ఎస్.నాయుడు, బి.తిరుపతి రెడ్డి, ఎం.వి.ప్రసాదరావు, పి.వి.సుబ్బారావు ప్రకాశం, ఎస్.ఎడ్విన్ జార్జిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు బి.వెంకట్రావు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమిటీలను రాష్ట్ర కమిటీ నియమించడం జరిగింది. ప్రకాశం జిల్లా అడ్హాక్ కమిటీకి కన్వీనర్‌గా ఏ.అమ్మయ్య, కోకన్వీనర్లుగా పి.ఆంజనేయులు, వి.బాలాజీ గారలను, మార్కాపురం జిల్లా అడ్హాక్ కమిటీగా వై.శ్రీనివాసులు, కోకన్వీనర్లుగా డి.వెంకటేశ్వర్లు, ఐ.అనోజీ రావు ను నియమించినారని వారు తెలిపారు. తదుపరి దిగువ తీర్మానాలు చేశారని కూడా తెలిపారు.



## డిజిటల్ అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన
### సైబర్ భద్రతపై బ్యాంకు అధికారుల విద్యార్థులకు సూచనలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తరపున బ్యాంక్ మేనేజర్ శ్రీ కృష్ణ, క్యాషియర్ నాగేంద్రబాబు తమ కళాజాత బృందంతో పాఠశాలను సందర్శించి విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ లావాదేవీలు, సైబర్ భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యాం ప్రసన్నతాంజలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాటలు, నాటికల ద్వారా బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ లావాదేవీలలో పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సులభంగా వివరించారు. తెలియని వ్యక్తులు లేదా బ్యాంకు అధికారులమని చెప్పి ఫోన్ చేసి ఓటీపీ, పాన్ నెంబర్, పిన్ నెంబర్ వంటి గోప్య సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియజేయకూడదని సూచించారు. ఈ విషయాన్ని ఇంటివద్ద తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ వ్యక్తిగత వివరాలను ఫోన్ ద్వారా అడగరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగమూర్తి, కిరణ్ కుమార్, ఆవులయ్య, రహమత్, ప్రసాద్, నాయబ్ రసూల్, నరేష్ పాల్గొన్నారు.

## ఆక్రమ నిర్మాణలు తొలగించాలని మహిళల వినతి



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలోని దిన్నెపురంలోని మున్సిపాలిటి పరిధిలోని గల స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, బయటి ప్రాంత వ్యక్తులు వచ్చి నిర్మాణలు చేపడుతున్నారని, అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా తగు చర్యలు తీసు కోవలసిందిగా కోరారన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల తరుచుగా చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రమాదాలన్నారు. ఈ ఆక్రమణలు పరిశీలించి తక్షణ ఆక్రమణలు తొలిగించి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ మేనేజర్ సురేష్ కు దిన్నెపురం మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను బోయిన రమాదేవి, సి.హెచ్.రాధ, మేకల సులోచన, బి.నాగేంద్రం, యనమల నాగేంద్రం, దనేకుల పూర్ణ, పి.అంజమ్మ, తెల్ల మేకల రమణమ్మ, నర్రా పద్మ తదితరులు ఉన్నారు.

## క్విస్ కళాశాల ఉపాధ్యాయులు హరిబాబుకు డాక్టరేట్


### అభినందించిన యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేస్తున్న మారుటూరి హరిబాబు డాక్టరేట్ అందుకున్నారు. విట్ చెన్నై యూనివర్సిటీ నుంచి ఆయన పీహెచ్ డీ పూర్తి చేశారు. 'పర్ఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ ఇమేజ్ ఫ్యూజన్ యూజింగ్ జనరలైజ్డ్ ఫజ్జీ సెట్స్ అండ్ అడాప్టివ్ ఫ్యూజన్ స్ట్రాటజీస్ ఫర్ అనటామికల్ అండ్ ఫంక్షనల్ బ్రెయిన్ ఇమేజస్' అనే టాపిక్‌లో డాక్టర్ వెల్మతి జి పర్యవేక్షనలో రిసర్చ్ చేసి డాక్టరేట్ అందుకున్నారు. అనాటమికల్, ఫంక్షనల్ బ్రెయిన్ ఇమేజింగ్ పద్ధతులను సమన్వయం చేసి, మరింత స్పష్టమైన, సమాచార పూర్వకమైన బ్రెయిన్ ఇమేజ్‌లను రూపొందించే మల్టీమోడల్ ఇమేజ్ ఫ్యూజన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ పరిశోధన ముఖ్య లక్ష్యం. వైద్య విభాగంలో శస్త్రచికిత్స, చికిత్స ప్రణాళిక తదితర అంశాల్లో ఈ పరిశోధన కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబును క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ కళాశాల సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొని హరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జయహో చంద్రన్న సాహో వెలుగొండకు తరలిరండి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రగతి రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలించిన అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు మండలంలోని టిడిపి కూటమి శ్రేణులు ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో పెద్దఎత్తున పాల్గొని ఘనస్వాగతం పలకాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాలకొండయ్య, ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి పశ్చిమ ప్రాంత ప్రజలకు తాగునీరు సాగునీరు ఇబ్బందులు లేకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసేందుకు అపర భగీరథుడుగా కృషిచేస్తున్న ముఖ్యమంత్రికి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు భారీగా తరలి వచ్చి ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని బొబ్బూరి రమేష్, బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి. మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, మండలకూటమి శ్రేణులను కోరారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## యువకుల మృతి దిగ్భ్రాంతి

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు

బాపట్లమేజర్ న్యూస్:మండలం పరిధిలోని గుంటూరు రోడ్ లో నల్లమడ వాగు లో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన విషాద సంఘటనపై బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది చాలా విషాదకరమైన సంఘటనగా పేర్కొన్నారు. చిన్నవయసులోనే యువకులు మృత్యువాత పడటం తనను కలచివేసిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాగరాజు కాలువలో ఈత కొడుతూ పిట్టల వాని పాలెం మండలం పోతన కట్ట వారి పాలెం చెందిన పీటా లీలా వంశీకృష్ణ, బాపట్ల మండలం కనకాద్రి నగర్ యాటగిరి చందు ఈ సంఘటనలో దుర్మరణం చెందారు. ఆయా కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గల్లంతయిన ఇరువురి మృతదేహాలను సహాయక బృందాలు మంగళవారం ఒడ్డుకు చేర్చి పోలీసు వారికి అప్పజెప్పారు, సందర్భంగా పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

## జయహో చంద్రన్న - సాహో వెలుగొండ కార్యక్రమానికి కదిలి రండి



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: ఒంగోలు జిల్లా టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఫిబ్రవరి 25న మార్కాపురం జిల్లాలో నిర్వహించనున్న 'జయహో చంద్రన్న – సాహో వెలుగొండ' కార్యక్రమానికి వెలిగండ్ల మండల హెడ్ క్వార్టర్‌లో ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న వెలిగండ్ల మండల పరిశీలకులు ఒంగోలు ఎయంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం.ఇంద్రభూపాల్‌లి పార్టీ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రజలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మౌలాలి, వెంకటేశ్వర్లు, కృష్ణారావు, లక్ష్మీనారాయణ, చిట్టి నరసింహారావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా జె.ఈ.ఈ మెయిన్స్‌లో శ్రీ ప్రతిభ విద్యార్థులు ప్రతిభ





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 24న మంగళవారం విడుదలైన జె.ఇ.ఇ మెయిన్స్ 2026 పేపర్ 2 పరీక్షా ఫలితాల్లో శ్రీ ప్రతిభ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరి చారు. యేరువా వెంకట అమర్నాథ్ రెడ్డి 98.5 పర్సంటేజ్, కుమ్మర వెంకట కళ్యాణ్ రామ్ 97.72శాతముతో అత్యధిక పర్సంటేజ్‌ను సాధించినట్లు శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన ఒక కార్య క్రమంలో ఆయా ప్రతిభ కనపరిచిన విద్యార్థు లను విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని వారు ఈ సందర్భంగా అభినందించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: ఎలిజిబెత్ రేఖ

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికులను వీధుల పాలు చేసిందని,రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని హామీలిచ్చి నెరవేర్చకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ బాపట్లలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో 42రోజుల పాటు సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే అంగన్వాడీల జీతాలు, పెంచుతామని హామీ ఇచ్చి నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు గడిచినా ఇంత వరకూ ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. అంగ న్వాడీల పట్ల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యధోరణతో వ్యవహరిస్తుందని విమర్శించారు.

# ఇండియా - క్యూబా పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ ప్రెసిడెంట్‌గా ఎంపి మాగుంట నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచ దేశాలతో సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా భారత పార్లమెంట్ అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 'పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్స్' పేరుతో ప్రత్యేక బృందాలను ప్రకటించారు. మొత్తం 60దేశాలతో ద్వైపాక్షిక బంధాలను మెరుగు పరచడం, భారత ప్రజాస్వామ్య గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడమే ఈ బృందాల లక్ష్యం. ఇందులో భాగంగా ఇండియా – క్యూబా పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ ప్రెసిడెంట్‌గా ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివా సులురెడ్డిని నియమించారు. ఈ సందర్భం గా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. దేశ ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతం గా అందరూ కలిసి విదేశీ దౌత్యంలో పాల్గొనడం విశేషం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని పార్లమెంటరీ పనితీరును, చట్టసభల వ్యవస్థను ఇతర దేశాలకు వివ రించడం, విదేశీ శాసన సభల్లో అమలువు తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయడం, ఈ చొరవ వల్ల అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రభావం మరింత పెరుగుతుందని, ప్రపంచ దేశాల మధ్య సయోధ్య కుదురుతుందని, ఇది భారత విదేశాంగ విధానానికి పార్లమెంటరీ వ్యవస్థ ఇచ్చే అతిపెద్ద సహకారంగా నిలుస్తుందని మాగుంట తెలిపారు.

# జనసేన ఉద్యమిపై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని ఉంగుటూరు ఎమ్మెల్యే, బాపట్ల పార్లమెంటు జిల్లా జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ సమన్వయకర్త పత్సమట్ల ధర్మరాజు చెప్పారు. మంగళవారం పట్టణంలోని గౌతమి గ్రాండ్ హోటల్ నందు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వీర మహిళలు, నాయకులు, జనసైనికులతో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా ,మేజర్ఆఆ,యన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ నెల 15న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తనవంతుగా రూ 2 కోట్లు ఇచ్చి ఉద్యమి సభ్యత్వం తీసుకొని ప్రారంభించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసకర రాక్షస పాలన జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లు పోర్చటానికి కొత్త రోడ్లు వేయటానికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. సాదిక్ (వాలంటీర్) ప్రదాత్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమి సభ్యత్వ నమోదు చేపట్టామని తెలిపారు. 90 వేల పైచిలుకు సభ్యత్వాలతో ప్రారంభమైన జనసేన క్రియాశీలక సభ్యత్వం నేడు 12 లక్షల సభ్యత్వాలు నమోదు జరిగాయన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సమాజంలో మార్పు కాంక్షించేవారు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలనుకు అనుగుణంగా ప్రజల్లోకి వెళు న్నామని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం తపన పడే పవన్ కళ్యాణ్ కు రోజురోజుకు ప్రజల్లో ఆదరణ మరింత పెరుగుతుంద న్నారు. పార్టీలో సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలు ప్రమాదాల బారినపడి ప్రాణాపాయం జరిగితే రూ 5 లక్షల బీమా, పాక్షికంగా అంగవైకల్యం జరిగితే రూ 2 లక్షల బీమా వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, తూర్పు సత్రం ఛైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## టిడ్కో గృహాలను సత్వరమే పూర్తి చేయాలి

### మౌలిక సదుపాయాలకు రూ.180కోట్లు మంజూరు చేయాలి

### చింతలలో టిడ్కో గృహ సముదాయాలను సందర్శించిన సిపిఎం బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పరిధిలో నిర్మాణంలో నిలిచిపోయిన టిడ్కో గృహాలను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. మంగళవారం నగర కమిటీ ఆధ్వర్యంలో చింతలలోని టిడ్కో గృహ సముదాయాలను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి, జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావులతో కూడిన బృందం సందర్శించింది. గృహ సముదాయంలో జరుగుతున్న పనులపై షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధి రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్లంబింగ్, టైల్స్ అమరిక వంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి. రమాదేవి మాట్లాడుతూ 2018లో టీడీపీ ప్రభుత్వం రూపాయికే పేదవారికి పక్కా ఇళ్లు అందిస్తామని ప్రారంభించిన టిడ్కో ప్రాజెక్టును తరువాతి వైసిపి, కూటమి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కూటమి రెండేళ్లుగా జాప్యం చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. చింతల ప్రాంతంలోని భూములు చౌడు నేలలు కావడంతో నివాసయోగ్యంగా ఉండేందుకు గ్రావెల్‌తో లెవలింగ్ పనులు చేపట్టాలని, త్రాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. రమేష్, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్, దారా వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు హనుమంతరావు, రాఘవరావు , తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ఏర్పాట్లు పరిశీలించిన గొట్టిపాటి

సూర్యప్రతినిధి, మార్కాపురం: నేడు సీఎం చంద్రబాబు మార్కాపురం జిల్లా పర్యటన నేపథ్యంలో పట్టణంలోని సాయిబాలాజీ హైస్కూల్ ఎదురు ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభ ప్రాంగణాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు, సీఎంవో అధికారులు తదితరులు పరిశీలించారు.







# ఘనంగా ఫోకస్ ఐకేర్ మూడో వార్షికోత్సవం





రేపల్లె, మేజర్‌న్యూస్: ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభించి మూడు సంవత్సరాల కాలంలో ఎన్నో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను పెట్టి ప్రజలకు ఎంతో సేవ చేశామని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాగిత కిషోర్ బాబు తెలిపారు. మంగళవారం ఫోకస్ ఐ కేర్ మూడో వార్షికోత్సవాన్ని వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. సిబ్బందితో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు కంటికి సంబంధించిన ఆపరేషన్లు చేయించుకోవాలి చెప్పారు. ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు పెద్దపెద్ద పట్టణాలు అనగా గుంటూరు విజయవాడ వరకే పరిమితమైనవి ఈ సేవలు మన దగ్గరలో ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువ కావాలని మీ అందరి కోసం ఈ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ద్వారా అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ చేయించుకోవాలనుకున్నవాళ్లు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ డీటెయిల్స్ జిరాక్స్ తీసుకుని రావాలని కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కంటి శుక్లాల ఆపరేషన్ చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులకు జిహెచ్ఎస్ కార్డు ద్వారా ప్రైవేటు ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కార్డుల ద్వారా అనుభవం కలిగిన వైద్యులచే ఆపరేషన్లు చేసి రోగుల మన్ననలను నిత్యం పొందుతూ ఫోకస్ ఐ కేర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసి వారికి కావలసిన మందులు కూడా అందిస్తున్నామని తెలిపారు. తమ వైద్యశాలలో నెలకి 100 సర్జరీ జరుగుతాయని అదేవిధంగా రోజు 50 నుంచి 60 ఓపి చూస్తున్నామన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ఎన్నో ఆపరేషన్లు చేయించుకుని మంచి చూపుల పొందాలని ఎండి కిషోర్ కోరారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని కలిసిన ముక్తార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని రాష్ట్ర షేక్ సంక్షేమం, అభివృద్ధి చైర్మన్ వి.యస్.ముక్తార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో షేక్ ల సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై సానుకూలంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ఎమ్మెల్యే సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిఐ వై.శ్రీనివాసరావు

మార్టూరు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, ఆదేశాలతో మార్టూరు సీఐ శ్రీనివాసరావు,పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులను హాల్ టికెట్ ఐడీ కార్డులు పరిశీలించి అనంతరం పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఇతర కమ్యూనికేషన్ కేంద్రాలు పరీక్ష పూర్తయ్యే వరకు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు మరియు కొత్త వ్యక్తులు ఎవరు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా తన సిబ్బందితో కలిసి పరీక్ష కేంద్రాల పరిసరాలలో తనిఖీ చేశారు. మార్టూరు సిఐ శ్రీనివాసరావు, తో తన సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం చంద్రన్న బహిరంగ సభకు తరలిరావాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రగతి రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగొండ ఫీడర్ కెనాల్ శంఖుస్థాపన సందర్భంగా జిల్లా కేంద్రమైన మార్కాపురంలో జరుగు భారీ బహిరంగసభకు మండలం నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర వ్యవసాయ కమీషన్ వైస్ చైర్మన్, టిడిపి మండల పరిశీలకులు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించి ముందుగా జయహో చంద్రన్న సాహో వెలుగొండ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం మర్రెడ్డి మాట్లాడుతూ పశ్చిమప్రకాశం ప్రజల జీవనాడి వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసి సాగునీరు తాగునీరు అందించి మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రాజెక్టు పూర్తిచేసి నీరందించాలని కృత నిశ్చయంతో వెలుగొండ ప్రాజెక్టు పురోగతి పనుల సందర్శనకు ముఖ్యమంత్రి వస్తున్నారని ఈసందర్భంగా మార్కాపురంలో జరిగే భారీ బహిరంగసభకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రనేత మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, అమడసాని బాలకేశవరెడ్డి, కె.వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, చావా శేఖర్, కె.ప్రసాద్, చినకాశయ్య, తిరపతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ నిర్మాణ పనుల శంకుస్థాపనకు నేడు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి అనంతరం నూతన మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనను న్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పుల్లలచెరువు మండలంలోనీ ప్రతి గ్రామాన్ని తిరిగి ప్రజలకు ఆహ్వాన పత్రికలు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు అందించి స్వయంగా ఆహ్వానించారు. సీఎం పర్యటనకు మండలంలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి శంకుస్థాపన కార్యక్రమం, బహిరంగ సభను ఘన విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులతో కలెక్టర్ ముఖాముఖి



చిన్నగంజాం,మేజర్‌న్యూస్: ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు.చిన్నగంజాం మండలం గొనసపూడిగ్రామంలో ఇండ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల స్థితిగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. చిన్నగంజాం మం డల పరిధిలో 70 మంది ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోగా, గొనసపూడి గ్రామంలో 12 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖా స్తుదారులలో మెడబలి దానమ్మ, భర్త బోసు బాబు స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఏవిధంగా చేసుకున్నారు. ఎవరికి చేసుకున్నారు, ఎక్కడ చేసుకున్నారు. అని, ఆన్లైన్ దరఖాస్తు ఆధారంగా వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దానమ్మ తనకు భర్తలేదని, ఉండటానికి నివాసం లేదని,తన మామ ఇంట్లో తలదాచుకుంటున్నానని, తనకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని అందువలన ఇంటిస్థలం కోసం దరఖాస్తు చేసుకున్నానని ఆమె కలెక్టర్‌కు వివరించారు.



## రాఘవను పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ నల్లబండ బజారుకు చెందిన బొర్రా రాఘవేంద్ర స్వల్ప అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాఘవేంద్ర త్వరగా కోలుకుని మళ్లీ ఆఫీస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



## అభివృద్ధి పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు: చైర్మన్ నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయి. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పు అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీరామచంద్ర మూర్తితో కలిసి చైర్మన్ పిచ్చయ్య అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా జూమ్ కాలువ పనులను పరిశీలించారు. మున్సిపాలిటీలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని చైర్మన్ పిచ్చయ్య తెలిపారు.

## అంగన్వాడీ ఆయా భర్తీకి నోటిఫికేషన్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండల పరిధిలోని జీడిచెట్లపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు మంగళవారం నోటిఫికేషన్ జారీఅయిందని సిడిపిఓ సులోచన ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతగల అభ్యర్థులు ఫిబ్రవరి24 నుండి మార్చి 5వ తేదీ లోపు ఇంకొల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయము నందు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల లోపు దరఖాస్తులను స్వీకరించబడునని ఆమె తెలిపారు.

## 27న గుంటూరులో జాబ్‌మేళా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాబ్స్ కోఆర్డినేటర్ డిఆర్డిఏ సీడాప్ సి.హెచ్.అరుణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ డే సంస్థ 150 టీం మెంబర్స్‌ను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. వేతనం రూ.15 వేల నుండి రూ 17వేల వరకు ఉంటుందన్నారు. గుంటూరులోని డిఆర్డిఏ వెలుగు ఆఫీస్ కలెక్టర్ బంగ్లా రోడ్ ఆపోజిట్ ఐబి గెస్ట్ హౌస్ గుంటూరు నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు.ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరయ్యే యువతి, యువకులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు నకలు, రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ జిరాక్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో శుక్రవారం ఉదయం హాజరుకావాలని అరుణ్ తెలిపారు. వివరాలకు 72072 18883 నెంబర్ తో సంప్రదించగలరన్నారు.



## హామీల అమలు కోసం అంగన్వాడీల నిరసన

కారంచేడు, మేజర్‌న్యూస్: అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతూ కారంచేడు మండల వ్యాప్తంగా అంగన్వాడి సిబ్బంది పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గత ఐదు సంవత్సరాల నుండి అంగన్వాడీ సిబ్బందికి జీతాలు పెంచలేదని గత సమ్మె సమయంలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 పెంచాలని తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. మండల పరిధిలోని అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ

పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ పర్చూరు లోని భవనం అంజిరెడ్డి తులా బందుల అర్జునయ్య జూనియర్ కాలేజీలో స్కిల్ సెంటర్ లో జూనియర్. సాఫ్ట్. వేర్ డెవలపర్స్. కోర్సును మూడు నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ డిగ్రీ బిటెక్ పూర్తిచేసిన. 18 నుండి 30 సంవత్సరాలలో పు యువతీ యువకులకు 28వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం. గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందిస్తుందని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వినోద్‌కుమార్ తెలిపారు. మరి వివరాలకు 6302764962 నంబర్‌ను సంప్రదించాలన్నారు.







# కొత్త జిల్లాలో సీఎం తొలి అడుగు

- ఎండలతో ఎడారిలా మారిన భూములకు జవజీవాలు
- దశాబ్దాలుగా సాగుతున్న నిరీక్షణకు ముగింపు
- రూ.456 కోట్లతో చేపడుతున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన
- వెలుగొండతో ప్రకాశం సహా పరిసర ప్రాంతాల వేల ఎకరాలకు భరోసా
- సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం
- బహిరంగ సభా వేదిక వద్ద ప్రజల సౌకర్యాలు, రాకపోకలపై ప్రత్యేక దృష్టి
- కొత్త జిల్లాలో తొలి పర్యటన కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత
- నేడు వెలిగొండకు సీఎం చంద్రబాబు

ఎండలతో ఎడారిలా మారిన నేలలకు ఇక నీటి ఊపిరి అందబోతుందా? ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలుగొండ నీరు రైతు గడపకు చేరువవుతుందా? ఈ ఆశల నడుమ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మార్కాపురం సమీపంలోని వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఈ సందర్భంగా టన్నెల్ పనులను స్వయంగా పరిశీలించడంతో పాటు, రూ.456 కోట్ల ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కేవలం నిర్మాణ పనుల ప్రారంభం మాత్రమే కాదు వేలాది రైతు కుటుంబాల భవిష్యత్తుకు బలమైన భరోసా ఇవ్వబోయే ఘట్టంగా భావిస్తున్నారు. వెలుగొండ జలాలు అందుబాటులోకి వస్తే ప్రకాశం జిల్లా సహా పరిసర ప్రాంతాల సాగుభూములు పునర్జీవం పొందనున్నాయి. కొత్త జిల్లాలో ముఖ్యమంత్రి తొలి పర్యటన కావడంతో రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి దిశగా వేగం పెరగడం రైతుల ఆశలను రెట్టింపు చేస్తోంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి కల ఇక నిజమవుతుందనే నమ్మకంతో రైతు లోకం ఎదురు చూస్తోంది.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

మార్కాపురం జిల్లాలో ఈ రోజు చారిత్రాత్మకంగా నిలవనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు చేరుకోనుండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మార్కాపురం సమీపంలోని వెలుగొండ ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించనున్న సీఎం, ప్రాజెక్టు పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ముఖ్యంగా టన్నెల్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించడం కీలక ఘట్టంగా మారనుంది. అదే సమయంలో రూ.456 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కాలువల లైనింగ్ ద్వారా నీటి వృథాను అరికట్టి, చివరి ఎకరానికి నీరు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ పనులు పూర్తైతే వేలాది ఎకరాలకు సాగునీటి భరోసా లభించి, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



### వెలిగొండకు వేగం రైతుల్లో ఆశలు

వెలుగొండ ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యమైన నీటిపారుదల యోజనల్లో ఒకటి. కృష్ణా నది జలాలను రాయలసీమ, ప్రకాశం జిల్లాల పొలాలకు చేర్చడమే దీని లక్ష్యం. ఎండలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఇది జీవనాడిగా భావిస్తున్నారు. సీఎం స్వయంగా టన్నెల్ పనులను పరిశీలించనుండటంతో పనులకు మరింత వేగం చేకూరుతుందని భావిస్తున్నారు. సీఎం రాకతో మార్కాపురం, పరిసర ప్రాంతాల్లో ఉత్సాహ వాతావరణం నెలకొంది. ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రాజెక్టు పూర్తి దిశగా అడుగులు పడుతున్నాయన్న ఆశ రైతుల్లో కనిపిస్తోంది. రాజకీయంగా కూడా ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

### పటిష్ట భద్రతా ఏర్పాట్లు

సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ ఎస్.వి.రమణ తదితరులు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి బహిరంగ సభ ఏర్పాట్లను సమీక్షించారు. మార్కాపురం-తర్లుపాడు రోడ్డులోని సభా ప్రాంగణం, సీఎం హెలికాప్టర్ దిగే హెలీప్యాడ్ ప్రాంతం, కాన్వాయ్ రూట్‌లను పరిశీలించారు. విఐపి వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించగా, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. దోర్నాల మండలం గంటావానిపల్లిలో జరగనున్న ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన హెలిప్యాడ్, బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను కూడా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

### సీఎం పర్యటన సాగేదిలా..

సీ ఎం చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాలో విస్తృత పర్యటించనున్నారు. ఫీడర్ కాలువ లైనింగ్ పను లకు శంకుస్థాపనతో పాటు మార్కాపురంలో నిర్వహిం చనున్న భారీ ప్రజా సభ ఈ పర్యటనకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఉదయం 10 గంటలకు తాడేపల్లి మండలంలోని ఉండవల్లి నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 10:20 గంటలకు వెలగపూడిలోని ఏపి అసెంబ్లీకి చేరుకుంటారు. అసెంబ్లీ కార్యక్రమాల అనంతరం 11:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి, 11:55 గంటలకు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుని మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా మార్కాపురం జిల్లాకు బయలుదేరనున్నారు.

### గంటవానిపల్లిలో శంకుస్థాపన

మధ్యాహ్నం 12:40 గంటలకు దోర్నాల మండలం గంటవానిపల్లి గ్రామంలోని ఫీడర్ కాలువ సమీప హెలిప్యాడ్‌కు చేరుకున్న అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారుల స్వాగతం స్వీకరిస్తారు. అనంతరం 12:50 గంటలకు ఫౌండేషన్ స్టోన్ వేదికకు చేరుకుని రూ.456 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఫీడర్ కాలువను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో చర్చిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మార్కాపురం మున్సిపాలిటీకి బయలుదేరనున్నారు.

### మార్కాపురంలో భారీ ప్రజాసభ

మధ్యాహ్నం 2:10 గంటలకు సెరికల్చర్ భవనం సమీప హెలీప్యాడ్‌కు చేరుకుని, 2:30 నుంచి 4:30 గంటల వరకు తర్లుపాడు రోడ్డులో నిర్వహించనున్న ప్రజా సమావేశంలో పాల్గొంటారు. ఈ సభలో సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగిస్తారు. సాయంత్రం 4:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి ఉండవల్లి నివాసానికి బయలుదేరి, సుమారు 5:20 గంటలకు చేరుకుంటారు.

## సీఎం పర్యటనకు సర్వం సిద్ధం: కలెక్టర్

దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు 25న శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విచ్చేయనున్న నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యేలు డా ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు: ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

మార్కాపురం జిల్లా దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం, మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సీఎం చంద్రబాబు బుధవారం హాజరు కానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల్లో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సీఎం కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. బందోబస్తు నిమిత్తం ఇద్దరు ఏఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 37 సీఐలు, 90 మంది ఎస్ఐలతో పాటు 1162 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బందిని కేటాయించామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్ఎస్‌జి అడిషనల్ ఎస్పీ ఎస్.వి.రమణ, నెల్లూరు అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, పల్నాడు అడిషనల్ ఎస్పీ వి.సత్తిరాజు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.





## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల

**నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ప్రతిపాదనలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ను మంగళవారం అమరావతి సచివాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఒంగోలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను అందజేశారు. ఎమ్మెల్యే దామచర్ల సూచించిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు.



# పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన





రేపల్లె, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తొందరపడకుండా ఆలోచించి అగ్నిని ఆర్పేందుకు ప్రయత్నించాలని అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు మంగళవారం పట్టణంలోని డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించి నీటితో మంటలకు దూరంగా ఉండి అగ్ని ఆపేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుర్రా అవర్ణ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు నేర్చుకున్న టువంటి అగ్ని ప్రమాదాల నుండి రక్షణ గ్యాస్ సిలిండర్ లీక్ నుండి మనల్ని మనం రక్షించుకునే విషయాలను ప్రమాదాలు సంభవించినప్పుడు భయపడకుండా ధైర్యంగా వాటిని ఎలా అధిగమించాలో కూడా ఇంటిదగ్గర వాళ్లకు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అగ్నిమాపక శాఖ వాహనం, దానిలోని వివిధ భాగాల పనితీరును వివరించారు. నీటిని సేకరించి ప్రమాదాలను ఎలా నివారించాలో చిన్నారులకు విపులీకరించారు. ప్రతి ఇంటిలో గ్యాస్ సిలిండర్ వాడటం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గ్యాస్ లీక్ జరిగితే ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఫైర్ ను ఎలా అదుపులోకి తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో అగ్రిమాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**సూర్య ప్రతినిధి బాపట్ల**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర కమ్యూనికేషన్ కేంద్రాలు పరీక్షలు పూర్తయ్యేంతవరకు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి, ఆవరణలను తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అనుకూల పరిస్థితులు కల్పించడంపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పరీక్షలు మొత్తం ముగిసే వరకు ఇదే పటిష్టమైన బందోబస్తు కొనసాగుతుందని వెల్లడించారు.



## ఈ-పంట నమోదు చేయాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి రైతు అన్ని సర్వే నంబర్లు ఈ-పంట నమోదు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నందనవనం, రామచంద్రాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకి రైతు గుర్తింపు కార్డు చేయాలి. పొగాకు పంట క్యూరింగ్ బ్యాలెన్స్ యాజమాన్య పద్ధతిలో తెలియచేయాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.గ్రామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి




అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈరోజు అంగన్వాడి ప్రాజెక్టు ల వద్ద రిలే నిరాహార దీక్షలకు పిలుపునిచ్చారు. అమృతలూరులోని ఆంజనేయ స్వామి గుడి సెంటర్ వద్ద అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలను మంగళవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అమృతలూరు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు బసవమ్మ,కోశాధికారి రమాదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమిటీ గౌరవ అధ్యక్షులు బి అగస్టీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె చేస్తున్న సమయంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి 22 నెలలు గడిచిపోయిన నేటికీ అమలు చేయలేదన్నారు.అంగన్వాడీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వాటి గురించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదని,ఓప్రక్క నిత్యవసర సరుకులు ధరలు పెరగడం వల్ల కుటుంబాలు, సెంటర్ల లో మెనూ అమలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ దీక్షలలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అమృతలూరు ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి సుజాత,సావిత్రి,భాగ్యమ్మ, సౌభాగ్య లక్ష్మి,రూప రాణి,పివి పద్మావతి, బుల్లెమ్మ, భాగ్యలక్ష్మి, మాలతి,సృజన,లక్ష్మి నీరజ,పద్మావతి, పద్మ,అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను విశ్వవిద్యాలయ స్థాయికి పెంచాలి






బాపట్ల మేజర్ న్యూస్:ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర గల బాపట్ల వ్యవసాయ కళాశాలకు విశ్వ విద్యాలయ హోదా ప్రకటించాలని 1965 – 1969 పూర్వ విద్యార్థి సంఘం అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సోమవారం వ్యవసాయ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థి సమ్మేళనం ముగింపు సభలో పాల్గొన్న నాటి విద్యార్థులు కళాశాలకు విశ్వ విద్యాలయ అర్హతలు అన్నీ ఉన్నాయని, ప్రభుత్వం ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవలసిందిగా కోరారు. అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి, డా.కె.సుశీల, డా.వి.సీతారాం బాబు, డా. డి.రమేష్, డా. టి.శ్రీనివాస రావు తదితర ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కళాశాల అభివృద్ధికి తాము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని, తమ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ.ఎల్.పి. యూనిట్ల ద్వారా విద్యార్థులలో వ్యవస్థాపకత సామర్థ్యాన్ని పెంపొందించడంపట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ యూనిట్ల ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.పాపిరెడ్డి, వెంకట్రామయ్య, రామ మోహన రావు, పెద్ది రెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సంక్షేమంపై హోం మినిస్టర్ దృష్టి



బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడలో మాజీ సైనికుల కోసం జరిగిన వెటరన్స్ డే వేడుకలలో మాజీ సైనికుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టు బడుతూ, ప్రతి జిల్లాలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మాజీ సైనికుల కోసం ప్రత్యేకమైన హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి మాజీ సైనికుల కుటుంబలకు తక్షణ సహాయ సహకారాలు అందించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ కి లెటర్ వ్రాయటం సంతోష దాయకశీ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాంంద్ర సాంబశి వరావు సోమవారం తెలియజేశారు. కార్యక్ర మంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు, సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మదరరావు లు పాల్గొన్నారు.



## అయోడిన్ సాల్ట్ వినియోగించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి అయోడిన్ సాల్ట్ వాడడం ఎంతో మంచిది అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సముద్రాల రమేష్ సూచించారు మంగళవారం ఉప్పుడి రోడ్ లోని యూపీహెచ్‌ఎస్ స్కూల్లో 15వ వార్డు సంజీవయ్య ఎలిమెంటరీ స్కూల్ లోని విద్యార్థులకు గాయిటర్ పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ అయోడిన్ వాడకం తగ్గినయెడల మానసిక ఎదుగుదల తగ్గుతుందని హైపోథైరాయిడ్ హార్మోన్ వచ్చి గాయిటర్ ప్రాబ్లం వస్తుంది అన్నారు. అయోడిన్ ప్రకృతి వనరులు తక్కువగా ఉంటుంది. అందువలన గవర్నమెంట్ ఉప్పు ను వాడాలని, అయోడైజ్డ్ చేసిన ఉప్పుని మూతపెట్టిన కంటైనర్ ఉంచుకోవాలని మూత తీసిన అయోడిన్ ఆవిరవుతుందని తెలియజేశారు. వంటలో చివరగా మాత్రమే అయోడిన్ కలపాలి అన్నారు 18 మందికి సాల్ట్ శాంపిల్స్ ,9 మందికి యూరిన్ శాంపిల్స్ సేకరించి టెస్టుల కొరకు బాపట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రభాకర్ ఏఎన్‌ఎం లు ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల సత్తాచాటిన నోరి

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మకమైన జాతీయ ప్రాజెక్టులకు రూపకల్పన చేసి బాపట్ల సత్తా చాటారు సుప్రసిద్ధ ఇంజనీర్ నోరి గోపాలకృష్ణమూర్తి మంగళవారం ఆయన 36వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబా మాట్లాడుతూ బాక్రానంగల్ డ్యాం, కోయిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ వంటి పలు ప్రాజెక్టులకు ఆయన రూపశిల్పిగా ఉన్నారని. 1963 లో పద్మశ్రీ ,1972లో పద్మభూషణ్ పురస్కారాలను అందుకున్నారు.బాపట్లలో జన్మించి, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి కీర్తి పతాకాన్ని ఎగురవేశారు ఆయన. ఇంటర్నేషనల్ లార్జ్ డ్యామ్స్ కాంగ్రెస్ కు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు నోరి. ఇండో బాంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూ జీకే మూర్తి, పురపాలక ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం మేరీ జాకబ్ ,ఉపాధ్యాయులు నాగవేణి, సాంబయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: ఎలిజిబెత్ రేఖ

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికులను వీధుల పాలు చేసిందని,రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని హామీలిచ్చి నెరవేర్చకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ బాపట్ల లోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో 42 రోజుల పాటు సమ్మె నిర్వహించినట్లు తెలిపారు.తాము అధికారంలోకి వస్తే అంగన్వాడీల జీతాలు, పెంచుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకూ ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. వేసవి సెలవుల జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## మృత్యువాత పడుతున్న జీవాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామంలో గుండెజబ్బు ఇతర అంతుచిక్కని వ్యాధితో సుమారు లక్ష రూపాయలు విలువగల 8 మేక పోతులు మృత్యువాత పడటంతో బాధిత జీవపోషకుడు ఆందోళన చెందుతున్న సంఘటన జరిగింది. వి.బైలు గ్రామానికి చెందిన దేవిశెట్టినారాయణ అనే పశుపోషకుడు జీవనాధారంగా జీవాలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రైతు నారాయణ తనకున్న మేకపోతులను మేత నిమిత్తం పొలానికి తీసుకువెళ్ళాడు.గత మూడురోజుల క్రితం మేకపోతులకు ఒక్కసారిగా జబ్బుచేసి మృత్యువాత పడుతుండటంతో పశువైద్య అధికారులకు రైతు సమాచారం అందించారు. పశు వైద్యులు శతవిధాల ప్రయత్నం చేసి చికిత్స చేసినప్పటికీ వ్యాధి నయంకాక గుండెజబ్బుతో పాటు లివర్ కూడా చెడిపోవడంతో గత మూడు రోజులుగా వరుసగా 8 మేక పోతులు మృత్యువాత పడటంతో బాధితుడు నారాయణ ఆందోళనతో వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భాదితునికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని బాధితుడు కోరుతున్నాడు.



## ఇఎల్ఎస్ఆర్ ట్యాంకుల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి వీకర్ సెక్షన్ కాలనీలకు మంచి నీటి సరఫరా చేయుటకు అమృత్ 2.0 పథకం కింద 3.76 కోట్ల రూపాయలతో సంపులు, ఇఎల్ఎస్ఆర్ ట్యాంకులు కట్టుట కొరకు అవసరమైన ఖాళీ స్థలముల కొరకు కె.వి.పాలెం, శిద్దా ఆయిల్ మిల్లు వద్ద, గంగవరం వెళ్లే లేఔట్, కె.అగ్రహారం వెళ్లే ప్రాంతాల్లోని కాళీ స్థలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పాల్గొన్నారు.



## వైసిపి రైతు విభాగం సంయుక్త కార్యదర్శికి సన్మానం

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు ఉరిబండి గోపినాథ్ ఆధ్వర్యంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ సంయుక్త కార్యదర్శి ఇమ్మడి శెట్టి శ్రీనివాస్ ను మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. మాజీ శాసన శాసనసభ్యు లు ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి కోన రఘుపతి ఆదేశాల మేరకు ఆయన నివాసం లో ఏర్పాటు చేసినా పట్టణ యువకులు ఆయనను పూలమాలతో శాలువాలతో ఆయనను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, బాపట్ల జిల్లా దివ్యంగుల విభాగ అద్యక్షులు చల్లా రామయ్య మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పోక పర్సన్ ఇనగలూరిమాల్యాద్రి తదితర నాయకులు యువకులు అభిమానులు పాల్గొన్నారు.

# రైతుబజారు ఏర్పాటుకు స్థల పరిశీలన

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి మరియు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనల తో భట్టిప్రోలు మార్కెట్ యార్డులో ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ ను ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం డి.ఈ.హరినాథ్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు మంగళవారం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో దుకాణ సముదాయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కొలతలు కొలిచి పరిశీలించారు.ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజారు ఏర్పాటు



చేయాలని సంకల్పించినట్లు చెప్పారు.దీంతో వేమూరు మార్కెట్ యార్డు గ్రామానికి దూరంగా ఉన్న దృష్ట్యా భట్టిప్రోలు మార్కెట్ యార్డ్ లో రైతు బజారు ఏర్పాటు చేసేం దుకు అన్ని విధాల అనుకూలంగా ఉందన్నారు.ఈ మార్కెట్ యార్డ్ లో ఆర్ అండ్ బి రహదారి ప్రక్కన పిఎసిఎస్ కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న స్థలంలో దుకాణాలు నిర్మిస్తే అన్ని విధాల ఉపయోగంగా ఉంటుందని భావించినట్లు చెప్పారు. ముందుగా సుమారు 10 నుండి 15 దుకాణాలు ఏర్పాటు చేసి తదనంతరం అభివృద్ధిని బట్టి మరిన్ని దుకాణాలు మార్కెటింగ్ యార్డ్ ద్వారా నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణానికి అనుమతులు లభిస్తే త్వరితగతిన పనులు కూడా ప్రారంభిస్తామని అందుకు గాను స్థానిక నాయకుల సహకారం కూడా ఉండాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజారావు,వేమూరు మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆంజనేయ సింగ్,సిబ్బంది ఉన్నారు.

## కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు వినియోగించుకోండి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు వారి కుటుంబాలకు సరైన ఆరోగ్య సమాచారాన్ని అందించడం ద్వారా మాతృ మరణాలరేటు,శిశు మరణాలరేటు తగ్గించడం కిలార్కి సేవల ముఖ్య ఉద్దేశమని జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సుగుణ అన్నారు.మంగళవారం చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఉన్న చిన్నగంజాం2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని రీజనల్ కిలార్కిప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు తో కలిసి ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా గర్భిణీలను మరియు బాలింతలను కలుసుకొని వారికి అందుతున్న ఆరోగ్య సేవలు, కిలార్కి సేవల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీలు,బాలింతలు తమ డేటాను ఆర్ సి హెచ్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే కిల్కారి సందేశాలు వారి ఫోన్ కు వస్తాయని వారు తెలిపారు.ఈ సందేశాలకోసం 911600 403660 నెంబర్ ను తమ మొబైల్ ఫోన్లో సేవ్ చేసుకోవాలని సూచించారు. మరలా వినాలను కుంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వినవచ్చని తెలిపారు.కిలార్కి సేవల ద్వారా నెలకు ఒకసారి వాయిస్ కాల్ రూపంలో



తల్లి,శిశు సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అందిస్తారని తెలిపారు. ఈ సేవ ద్వారా గర్భధారణసమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం మరియు ఐరన్ టాబ్లెట్లు,ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,శిశువుకు వేయాల్సిన టీకాలు,తల్లిపాలు పట్టించడం, శిశువు సంరక్షణ,కుటుంబ నియంత్రణ పద్ధతులు మొదలైన వివరాలు అందిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి సాయి శ్రీ చరణ్, సి హెచ్ ఓ ఝాన్సీ,పీహెచ్ఎన్ స్వర్ణలత, హెచ్ విఉల్దారాణి,ఎం ఎల్ హెచ్ పి రమాదేవి, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.




## కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారు గ్రామంలోనే కాకుండా నెల్లూరు,ప్రకాశం జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది పేదలకు ఉచి త వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామా ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హాస్పిటల్ పిఆర్ఓ రాఘవేంద్రరావు మాట్లాడుతూ 100 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వీరిలో 20 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని తెలిపారు.

## సిఐటియు, ఏఐటియుసి అనుబంధ సంఘాల ధర్నా



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలుకి కనీసం వేతనం 26,000 అమలుచేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం రేపల్లె ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద అంగన్వాడీ వర్కర్స్ రిలే నిరాహారదీక్షలు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) సంఘాల ఉమ్మడి పిలుపు మేరకు రేపల్లె ప్రాజెక్ట్ కార్యాలయంలో వద్ద సిఐటియు, ఏఐటియుసిగా రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ సీనియర్ నాయకులు దీక్షలో పాల్గొన్నవారికి పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ దీక్షలను ఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కే. ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలను గత ప్రభుత్వాలు ఈ ప్రభుత్వాలు పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రస్తుత బడ్జెట్లో అంగన్వాడి మహిళల వేతనాల పెంపుదల కోసం ప్రకటించకపోవడం అన్యాయం,అన్ని సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి,వేసవి మే నెల మొత్తం సెలవులు ఇతర రాష్ట్రాల్లో లాగా అమలు చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఫీడింగ్ క్వాలిటీ పెంచి ఆన్లైన్లో పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు,ఎన్నో ఆశలతో ఈ ప్రభుత్వం పై మహిళలు నమ్మకం పెట్టుకున్నప్పటికీ మహిళా పక్షపాతి ప్రభుత్వం అనే మాటలు చెప్పుకుంటూ మహిళలను రోడ్డు మీదకు తీసుకొస్తానని అన్నారు.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణి మాట్లాడుతూ రిటైర్డ్ అయిన వారికి గ్రాడ్యుటి ఇస్తామన్న హామీని అమలుచేయాలని, 42 రోజులు పోరాటం చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ కాపీ హామీలు అమలుచేయాలి అని డిమాండ్ చేశారు, రిలే నిరాహారదీక్షలు ముగింపులో మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు,ఈ రిలే నిరాహార దీక్షలుకు సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్, ఏఐటియుసి నాయకులు పి.బిక్షాలు, (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం)ఐద్వా నాయకులు సుదీప్తి ధనమ్మ,అహల్య మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి అనుబంధ సంఘాల అంగన్వాడీ వర్కర్స్ నాయకులు ఎస్.నిర్మల జ్యోతి,ఎన్ కృష్ణకుమారి, డి.జ్యోతి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభను విజయవంతం చేయండి: గంటా

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లాలో జరుగుతున్న సీఎం ప్రోగ్రాంను విజయవంతం చేయాలని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు నేడు మార్కాపురం జిల్లాలో నిర్వహించనున్న "జయహో చంద్రన్న – సాహో వెలుగొండ" కార్యక్రమానికి హనుమంతునిపాడు గ్రామ ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి (రైల్వే కాంట్రాక్టర్ బెంగళూరు) అన్నారు. హనుమంతునిపాడులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. జయహో చంద్రన్న సాహో వెలుగొండ! జై తెలుగుదేశం పార్టీ! ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో ఉద్యోగ విద్యా అవకాశాలు మెరుగుపడతాయి

## ◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గడచిన 40 సంవత్సరాలుగా అమెరికాలో ఉన్నామని,గతంలో ఎప్పుడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతిదిగా కీలక పదవిలో నియమింపబడిన జయరాం మంగళవారం మండలంలోని గుత్తవారిపాలెంలో తాన మాజీ అధ్యక్షులు నాదెండ్ల గంగాధర్ నివాసంలో జరిగిన ఓవివాహ వేడుకలకు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందని,ప్రస్తుతం ఉన్న పరిస్థితి అమెరికాలో గతంలో ఎప్పుడు చూడలేదని,45 సంవత్సరాలుగా అమెరికాలో ఉన్నామని,చాలా దురదృష్టకరమైన పరిస్థితి నేడు నెలకొని ఉందన్నారు. దురదృష్టవశాత్తు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలసీల కారణంగా ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది మన తెలుగు ప్రజలేనన్నారు.టెక్నాలజీ బేస్ మీద ఎక్కువ మంది విద్యార్థులు అమెరికాలో ఉండటానికి ట్రంపు యాక్షన్స్ వల్ల ఇబ్బందిగా ఉందని, అలాగని భయపడాల్సిన పని ఏమీ లేదని,ఇట్స్ కైండ్ ఆఫ్ సైకిల్ లా రోల్ ఆఫ్ రోస్టర్ల



ఉంటుందని, ఇంతకుముందు ఇలాంటివి చాలా చూసామని కొన్ని కొన్ని సందర్భాల్లో ఇలాంటి పరిస్థితులు వస్తాయని, సెనెట్లో,కాంగ్రెసులో కూడా కొన్ని మార్పులు జరుగుతాయని,ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే మార్పులు ఇవన్నీ చూసామని,ఇప్పుడు ప్రస్తుతం రిపబ్లిక్ పార్టీ ట్రంప్ చేతిలోనే ఉండటం వల్ల అన్నీ అతని చేతిలో ఉన్నాయని, కాంగ్రెసు,సెనెట్ అన్ని అతని చేతిలో ఉండటం వలన అతను ఏది అనుకుంటే అది చేయగలుగుతున్నాడని,భవిష్యత్ లో ఈ నవంబర్ దాటిన తర్వాత జరిగే ఎలక్షన్ల ద్వారా అతను ఏది చేయాలన్నా అంత ఈజీగా ఉండదని ట్రంప్ ని ఉద్దేశించి అన్నారు.ఏది అమల్లోకి రవాలన్నా సెనెట్టు,కాంగ్రెస్ అప్రూవల్ ఉండాలి కాబట్టి మనమంతా కొంత ఓర్పుగా ఉంటే జాబ్ మార్కెట్ కూడా మెరుగు అవుతుందన్నారు.ఇంతకుముందు 60 నుంచి 70 వేల మంది వరకు ఎంఎస్సీ విద్యార్థులు మన ఇండియా నుంచి ఇక్కడికి వచ్చే వారని, ప్రస్తుతం అది నాలుగు నుండి ఐదు వేలకు పడిపోయిందని,కచ్చితంగా రానున్న రోజుల్లో మార్పు అయితే వస్తుందని, అక్కడ ఉన్న వారందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఆరు నెలలు ఓర్పుగా ఉండగలిగితే విద్యార్థులంతా వారి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ నిలబడితే భవిష్యత్తు ఉంటుందన్నారు.అనుకోని పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయని, భవిష్యత్తులో బాగుంటుందని తమకు సాధ్యమైనంత సాయం మన విద్యార్థులకు చేయడానికి సిద్ధంగా ఉన్నామని,అంతగా ఇబ్బంది పడాల్సిన పనిలేదని అనేక కంపెనీలు ఉన్నాయని అందరికీ అవకాశాలు కల్పించేలా తాము చూస్తామన్నట్లుగా తెలిపారు.పాలసీలు మార్చే అంత స్థాయిలో లేకపోవచ్చు గాని కచ్చితంగా డెమొక్రటిక్ పార్టీకి మెజార్టీ గనుక వస్తే అంతా మంచి జరుగుతుందని గట్టిగా నమ్ముతున్నామన్నారు. ఈయన వెంట నార్త్ అమెరికా లో నివసిస్తున్న పరుచూరి ఆంజనేయులు,తానా మాజీ అధ్యక్షులు గంగాధర్,గుత్తా వెంకట రత్నం,నల్లూరి వెంకటరత్నం,రామకృష్ణ తదితరులు ఉన్నారు.



## వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్ఐ సైదా

మార్టూరు, మేజర్ న్యూస్: మార్టూరు అమరావతి స్పిన్నింగ్ మిల్లు వద్ద ఎస్ఐ సైదా వాహనాలు తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా హెల్మెట్, సరైన పత్రాలు లేని ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సైదా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం సభను విజయవంతం చేయండి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 25న మార్కాపురం జిల్లాలో నిర్వహించనున్న "జయహో చంద్రన్న -- సాహో వెలుగొండ" కార్యక్రమానికి నల్లగండ్ల గ్రామ ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న సొసైటీ సింగల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణ రెడ్డి, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మారం రెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మారం రెడ్డి వెంకటరెడ్డి, ముక్కు కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సిఐ వై.శ్రీనివాసరావు

మార్టూరు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, ఆదేశాలతో మార్టూరు సీఐ శ్రీనివాసరావు,పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులను హాల్ టికెట్ ఐడీ కార్డులు పరిశీలించి అనంతరం పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఇతర కమ్యూనికేషన్ కేంద్రాలు పరీక్ష పూర్తయ్యే వరకు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు మరియు కొత్త వ్యక్తులు ఎవరు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా తన సిబ్బందితో కలిసి పరీక్ష కేంద్రాల పరిసరాలలో తనిఖీ చేశారు. మార్టూరు సిఐ శ్రీనివాసరావు, తో తన సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం చంద్రన్న బహిరంగ సభకు తరలిరావాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రగతి రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగొండ ఫీడర్ కెనాల్ శంఖుస్థాపన సందర్భంగా జిల్లా కేంద్రమైన మార్కాపురంలో జరుగు భారీ బహిరంగసభకు మండలం నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి రావాలని రాష్ట్ర వ్యవసాయ కమీషన్ వైస్ చైర్మన్, టిడిపి మండల పరిశీలకులు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించి ముందుగా జయహో చంద్రన్న సాహో వెలుగొండ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం మర్రెడ్డి మాట్లాడుతూ పశ్చిమప్రకాశం ప్రజల జీవనాడి వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసి సాగునీరు తాగునీరు అందించి మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రాజెక్టు పూర్తిచేసి నీరందించాలని కృత నిశ్చయంతో వెలుగొండ ప్రాజెక్టు పురోగతి పనుల సందర్శనకు ముఖ్యమంత్రి వస్తున్నారని ఈసందర్భంగా మార్కాపురంలో జరిగే భారీ బహిరంగసభకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రనేత మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, అమడసాని బాలకేశవరెడ్డి, కె.వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, చావా శేఖర్, కె.ప్రసాద్, చినకాశయ్య, తిరపతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 'జయహో చంద్రన్న - సాహో వెలుగొండ'

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నూతన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి తొలిసారి జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్న సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేది బుధవారం మార్కాపురం జిల్లాలో నిర్వహించనున్న 'జయహో చంద్రన్న - సాహో వెలుగొండ' కార్యక్రమానికి హనుమంతునిపాడు గ్రామ ప్రజలను ఆహ్వానిస్తూ హనుమంతునిపాడు మండల పరిశీలకులు పొలంరెడ్డి దినేష్ రెడ్డి ఎన్విరాన్మెంట్ బోర్డు చైర్మెన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, మండల తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రజలను ఆహ్వానించారు.



## అభివృద్ధి పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు: చైర్మన్ నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయి. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పు అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీరామచంద్ర మూర్తితో కలిసి చైర్మన్ పిచ్చయ్య అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా జూమ్ కాలువ పనులను పరిశీలించారు. మున్సిపాలిటీలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని చైర్మన్ పిచ్చయ్య తెలిపారు.

## ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులతో కలెక్టర్ ముఖాముఖి



చిన్నగంజాం,మేజర్‌న్యూస్: ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు.చిన్నగంజాం మండలం గొనస పూడిగ్రామంలో ఇండ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల స్థితిగతులను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. చిన్నగంజాం మం డల పరిధిలో 70 మంది ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోగా, గొనసపూడి గ్రామంలో 12 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖా స్తుదారులలో మెడబలి దానమ్మ, భర్త బోసు బాబు స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఏవిధంగా చేసుకున్నారు. ఎవరికి చేసుకున్నారు, ఎక్కడ చేసుకున్నారు. అని, ఆన్లైన్ దరఖాస్తు ఆధారంగా వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దానమ్మ తనకు భర్తలేదని, ఉండటానికి నివాసం లేదని,తన మామ ఇంట్లో తలదాచుకుంటున్నానని, తనకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని అందువలన ఇంటిస్థలం కోసం దరఖాస్తు చేసుకున్నానని ఆమె కలెక్టర్‌కు వివరించారు.

## 27న గుంటూరులో జాబ్‌మేళా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాబ్స్ కోఆర్డినేటర్ డిఆర్డిఏ సీడాప్ సి.హెచ్.అరుణ్ మంగళవారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ డే సంస్థ 150 టీం మెంబర్స్‌ను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. వేతనం రూ.15 వేల నుండి రూ 17వేల వరకు ఉంటుందన్నారు. గుంటూ రులోని డిఆర్డిఏ వెలుగు ఆఫీస్ కలెక్టర్ బంగ్లా రోడ్ ఆపోజిట్ ఐబి గెస్ట్ హౌస్ గుంటూరు నం దు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలి పారు.ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరయ్యే యువతి, యువకులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు నకలు, రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ జిరాక్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో శుక్రవారం ఉదయం హాజరుకావా లని అరుణ్ తెలిపారు. వివరాలకు 72072 18883 నెంబర్ తో సంప్రదించగలరన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ముక్తార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని రాష్ట్ర షేక్ సంక్షేమం, అభివృద్ధి చైర్మన్ వి.యస్.ముక్తార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో షేక్‌ల సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలపై చర్చించారు. సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై సానుకూలంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ఎమ్మెల్యే అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.